క్లుప్తంగా

కొత్త అగ్రహారంలో ఫ్యామిలీ డాక్టర్



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి సుబ్రహ్మణ్యం

కె.కోటపాడు: కోవిడ్ వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా వైద్య సిబ్బంది ఇచ్చే ఆరోగ్య జాగ్రత్తలను ప్రజలు పాటించాలని చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని కొత్త అగ్రహారంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ సేవలను అందించారు. 135 మందికి ఓపీ ద్వారా వైద్యంతో పాటు, మంచానపడ్డ నలుగురు రోగుల ఇళ్లకు వెళ్లి వైద్య పరీక్షలు చేసి, మందులిచ్చారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు ఆరోగ్య పరీక్షలను, బీపీ, సుగర్ టెస్టులు జరిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డీఎస్ఎన్ రాజు, రమణ, చిన్నమ్ములు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన



వంటర్లపాలెం వైద్య శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు

మాడుగుల రూరల్: మండలంలోని వంటర్లపాలెంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. విశాఖలోని అనిల్ నీరుకొండ ఆస్పత్రి ఆధ్వర్యంలో కేజే పురం భానోదయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సౌజన్యంతో జరిగిన శిబిరంలో శస్త్ర చికిత్సలకు 16 మందిని రిఫర్ చేశారు. సొసైటీ అధ్యక్షుడు రాపేట రామకొండలరావు, వంటర్లపాలెం మాజీ సర్పంచ్ కుమారరాజు, శీలం రాఘవేంద్ర, ఆడారి కన్నారావు తదితరుల పర్యవేక్షణలో ఆస్పత్రి వైద్యులు మహితాకృష్ణ, సాయిసింహ, వృక్షాన్, ప్రియాంక, శ్రావణి వైద్య సేవలు అందించారు. క్యాంప్ కోఆర్డినేటర్ కె.ఉదయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా నాయుడు

మాకవరపాలెం: బీజేపీ మండల అధ్యక్షుడిగా మర్రి నాయుడు నియామకమయ్యారు. మండలంలోని రాచపల్లి కామేశ్వరమ్మ ఆలయం వద్ద మంగళవారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత కమిటీలో ఉపాధ్యక్షుడిగా ఉన్న నాయుడును పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. పార్టీ నాయకులు ఎర్రంనాయుడు, రాంబాబు తదితరులు నాయుడిని అభినందించారు.

ప్రజా హక్కుల కోసం సీపీఐ పోరాటం



జెండా ఆవిష్కరణలో సీపీఐ నాయకులు

కె.కోటపాడు: ప్రజాస్వామ్య హక్కుల కొరకు సీపీఐ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా సమితి సభ్యుడు వేచలపు కాసుబాబు అన్నారు. సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం కె.కోటపాడు, మర్రివలస, సూదివలస గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గొర్లె దేముడుబాబు, పొంతపల్లి రామారావు, రెడ్డి అప్పలనాయుడు, దమ్ము ముత్యాలనాయుడు, ఇల్లాకు రాము పాల్గొన్నారు.

ఘనంగా పౌర్ణమి పూజలు



పాకలపాడు గురుదేవులను దర్శించుకుంటున్న భక్తులు

నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధి బలిఘట్టం పవిత్ర ఉత్తరవాహిని నదీ తీరాన ఉన్న శ్రీ పాకలపాడు గురుదేవుల ఆశ్రమంలో మంగళవారం మార్గశిర పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి. పౌర్ణమి పూజల్లో పాల్గొని, నవగ్రహ సహిత పంచాయతన పూజ, హోమం నిర్వహించటం ద్వారా దోష నివారణ తొలగి, అనుకున్న కార్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. దీంతో పౌర్ణమి పూజలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పూజల అనంతరం భక్తులు గురుదేవులను దర్శించుకున్నారు. పౌర్ణమి పూజలతో ఆశ్రమంలో భక్తుల కోలాహలం నెలకొంది.



చోడవరంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



మాకవరపాలెంలో ఆడుదాం ఆంధ్రా.. పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సత్యనారాయణ



నాతవరంలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ సభ్యులు అప్పలనర్స, అధికారులు



జేడీ పేటలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్ తదితరులు

అంబరాన్నంటేలా.. ఆడుదాం ఆంధ్రా..

అట్టహాసంగా మొదలైన గ్రామ/వార్డు స్థాయి పోటీలు

గ్రామీణ స్థాయిలో క్రీడల్ని ప్రోత్సహించాలి. మెరికల్లాంటి క్రీడాకారుల్ని తయారు చేయాలి. జాతీయ, అంతర్జాతీయ క్రీడారంగంలో మన రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపజేయాలి. అదే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం.. ఆంధ్రా'కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఐదు దశల్లో జరగనున్న పోటీల్లో తొలి దశ అయిన వార్డు/గ్రామ సచివాలయ పరిధి పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. గ్రామాల నుంచి ప్రతిభ కనబరచిన మెరికల్లాంటి క్రీడాకారులు ఈ పోటీల్లో తలపడ్డారు. క్రీడల్ని గెలిపించేందుకు తమవంతు ప్రయత్నించారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

చోడవరం: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్‌లో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ క్రీడల్లో భారతదేశం నుంచి ఆంధ్రప్రదేశ్ సత్తా చాటాలన్నదే సీఎం జగన్ ఆశయమన్నారు. గ్రామ స్థాయిలో క్రీడలపై ఆసక్తి ఉన్న యువత ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చూపితే మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చొక్కాకుల వెంకట్రావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రోత్సాహం లేక మరుగున పడిపోతున్న క్రీడాకారులను ప్రోత్సహించి, వారికి మంచి భవిష్యత్ అందించాలని ముఖ్యమంత్రి ఈ పోటీలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ జొన్నాడ శ్రీనువాసరావు, ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ గాడి అప్పారావు, బండి నూకాలమ్మశ్రీను, ఉగ్గిన నాగబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, వైస్ ఎంపీపీలు బైన ఈశ్వరరావు, బుద్ద గంగరాజు, మండల యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు గూనూరు రాజు పాల్గొన్నారు.

నర్సీపట్నం: గ్రామీణ స్థాయి నుంచే క్రీడా కుసుమాలను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ 1, 2, 3 సచివాలయాల క్రీడా పోటీలను బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఆర్డీవో జయరాంతో కలిసి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిభ ఉండి సరైన ప్రోత్సాహం లేక అనేక మంది క్రీడాకారులు మరుగునపడ్డారని తెలిపారు. 15 ఏళ్లు పైబడిన వారిలో క్రీడల పట్ల ఆసక్తి పెంచి వారిలోని ప్రతిభకు పట్టం కట్టేందుకు సీఎం జగన్ సంకల్పించారని పేర్కొన్నారు. 47 రోజుల పాటు జరిగే పోటీలకు ప్రభుత్వం రూ.12 కోట్లు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తాచాటి నియోజకవర్గానికి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఆరోగ్యవంతమైన దేహానికి, ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని ఆర్డీవో జయరాం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కబడ్డీ క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు, ఎంపీడీవో జయమాధవి, ఎంఈవో సీహెచ్ తలుపులు, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, లగుడు స్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాడుగుల: నిరుపేద యువతలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం జగన్ ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.పోలినాయుడు అన్నారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేమవరపు రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఇన్‌చార్జి ఎంపీడీవో మీనాకుమారి, పంచాయతీ కార్యదర్శి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

➡ మండలంలోని జేడీ పేటలో వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, సర్పంచ్ కోసిరెడ్డి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభమయ్యాయి. సత్యవరంలో ఎంపీటీసీ తలారి అప్పారావు, వీరనారాయణంలో ఎంపీటీసీ దాడి నూకరత్నం, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి విస్సారపు రామారావు క్రీడా పోటీలను ప్రారంభించారు.

మాకవరపాలెం: ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎంపీపీ రుత్తల సత్యనారాయణ ప్రారంభించారు. మండలంలోని 15 సచివాలయాల పరిధిలో మంగళవారం పోటీలు జరిగాయి. గిడుతూరు, శెట్టిపాలెం, మాకవరపాలెం, తామరం సచివాలయాల పరిధిలో పోటీలను ఎంపీపీ ప్రారంభించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 1780 మంది యువకులు, 1502 మంది యువతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గోవింద, డీసీసీబీ మాజీ డైరెక్టర్ భద్రాచలం, తూర్పుకాపు సంఘ అధ్యక్షుడు హరిబాబు, వైస్ ఎంపీపీలు రాజారావు, లక్ష్మి, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు జె.రె.రాజు, తహసీల్దార్ ప్రసాద్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గొలుగొండ: మండలవంలోని నర్సింగబిల్లిలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యన్నారాయణ, మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, పాత కృష్ణదేవిపేటలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి ఆధ్వర్యంలో పోటీలు ప్రారంభమయ్యాయి. మండలంలోని 27 పంచాయతీల్లో పోటీలు ప్రారంభం కావడంతో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆయా గ్రామ సర్పంచ్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభను గుర్తించేందుకు ఆడుదాం ఆంధ్రా.. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. సచివాలయ స్థాయి పోటీలను కె.కోటపాడు హైస్కూల్లో మంగళవారం ప్రారంభించారు. మండలంలోని 22 సచివాలయాల్లో క్రికెట్, వాలీబాల్, షటిల్, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్ పోటీలను జనవరి 9 వరకూ నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి తెలిపారు. ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంఈవోలు సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్, అధికారులు శ్వేత, బాలాజీ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు. పిండ్రంగి సచివాలయంలో యువకులతో కలిసి సర్పంచ్ వేచలపు దొరబాబు, ఎంపీటీసీ నెక్కల గోపి ఆడుదాం ఆంధ్రా ర్యాలీని గ్రామంలో నిర్వహించారు.



వడ్డాదిలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు



చీడికాడలో క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ జయమ్మ



కె.కోటపాడులో అనురాధ, జగన్‌మోహన్



నర్సింగబిల్లిలో ఆటల పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం



పిండ్రంగిలో ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ దొరబాబు



రావికమతం: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజు

రోలుగుంట: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా రోలుగుంట జెడ్పీ హైస్కూల్లో ఈవోపీఆర్డీ మల్లికార్జునరావు ప్రారంభించి, పీఈటీ గోవిందకు పలు సూచనలు చేశారు. కె.నాయుడుపాలెం, కొవ్వూరు, శరభవరం, నిండుగొండ తదితర గ్రామాల్లో మైదాన ఏర్పాట్లను పరిశీలించి క్రీడాకారులకు కల్పించాల్సిన వసతులపై నిర్వాహకులకు సూచనలు చేశారు. ప్రత్యేకాధికారి ప్రసాదరావు పర్యవేక్షించారు.

చీడికాడ: మండలంలోని 13 సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. చీడికాడ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం వాలీబాల్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.వి.రాణి, ఎంపీడీవో జయప్రకాష్, ఎంఈవోలు రమణ, బొంజుబాబు, వైఎస్సార్‌సీపీ నేతలు పరువాడ మహేష్, ఎస్.మహేష్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: ఆడుదాం ఆంధ్రా పోటీలను ఎం.కోటపాడులో మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎం.కోటపాడు, వల్లాపురం ఉప సర్పంచ్‌లు శానాపతి గంగాధర్, కరణం రాము, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

➡ ఎం.కోడూరులో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు ముమ్మిన రమణబాబు క్రీడా పోటీలను ప్రారంభించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు పాల్గొన్నారు.

➡ తాటిపర్తిలో సర్పంచ్ అల్లంగి వెంకట గౌరీదేవి, ఎ.వీరనారాయణం, ముకుందపురం, వీరవల్లి, పోతనపూడి, జి.అగ్రహారం, వీరనారాయణం, సాగరం, కె.జె.పురం గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో పోటీలు ప్రారంభమయ్యాయి. సచివాలయ సిబ్బంది, పీడీలు పాల్గొన్నారు.

నాతవరం: మండల కేంద్రంలో రెండు సచివాలయాల పరిధి కబడ్డీ పోటీలను ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, ప్రభుత్వం నగదు బహుమతులు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి, తహసీల్దార్ ఎస్‌వీవీ శ్రీనివాస్‌నాయుడు. ఎంపీడీవో హనుమంతరావు, ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు, నాతవరం సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, ఈవోపీఆర్డీ మూర్తి, పంచాయతీ కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు పండగలా సాగాయి. వడ్డాదిలో జెడ్పీటీసీ దొండా రాంబాబు, సీతయ్యపేటలో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరీదేవిలు పోటీలను ప్రారంభించారు. వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చిన బాబు, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి కె.అచ్చింనాయుడు, జిల్లా కార్యదర్శి జోగా కొండబాబు, మండల యూత్ అధ్యక్షుడు వేపాడ మధు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రావికమతం: మండలంలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ఎంపీపీ పైల రాజు క్రికెట్ ఆడి మంగళవారం ప్రారంభించారు. సచివాలయాల పరిధిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఈ పోటీలను ప్రారంభించారు. యువ క్రీడాకారుల్ని ప్రోత్సహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రవికిరణ్, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, వైస్ ఎంపీపీ దంట్ల వెంకటరమణ, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిర్మయిబాబా జయంతి వేడుకలు



బాబా దివ్య సమాధి వద్ద అంజలి ఘటిస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: జ్యోతిర్మయి బాబా ఆశ్రమం ఆధ్యాత్మిక కేంద్రంగా మారి పలువురికి ఆశ్రయం కల్పిస్తోందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మంగళవారం జ్యోతిర్మయి బాబా 98వ జయంతి వేడుకలు మండలంలోని కొమళ్లపూడి అమరపురి కొండపై ఘనంగా జరిగాయి. బాబా దివ్య సమాధిని దర్శించుకుని, అంజలి ఘటించారు. దివంగత సీఎం వైఎస్సార్ హయాంలో జ్యోతిర్మయి బాబా ఆశ్రమం కోసం ఉచితంగా భూమిని అందించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పలువురు పేదలకు పళ్లు, రొట్టెలు అందించి, ఐదు వేల మందికి అన్న సమారాధన చేశారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరీదేవి, డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి కె.అచ్చింనాయుడు, మండల యూత్ అధ్యక్షుడు వేపాడ మధు, నాయకులు ముచ్చకర్ల అప్పారావు, సత్తిబాబు, సూర్య ప్రకాష్, ఈశ్వరరావు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత సన్యాసినాయుడు మృతి



సన్యాసినాయుడు ఇంటి వద్ద విచార వదనంలో విప్ ధర్మశ్రీ, నేతలు

రావికమతం: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, టి.అర్జాపురం గ్రామ మాజీ ఉప సర్పంచి ఇల్లపు సన్యాసినాయుడు(62) మంగళవారం హఠాన్మరణం చెందారు. నిన్నటి వరకూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పని చేసిన ఆయనకు మంగళవారం ఉదయం శ్వాస ఇబ్బందిగా ఉండి, నొప్పి రావడంతో కుమారులు ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్టు అతని కుమారుడు రాజునాయుడు తెలిపారు. సన్యాసినాయుడు ప్రస్తుతం విప్ ధర్మశ్రీ వెంటే ఉంటూ పార్టీకి ఎన్నో సేవలందించారు. ఆయన భౌతిక కాయాన్ని ధర్మశ్రీతో పాటు పలు మండలాల నాయకులు సంతాపం తెలిపారు. ఆయన మృతదేహంపై వైఎస్సార్‌సీపీ జెండాను ఉంచి నివాళులర్పించారు.

ఉపాధి నిధుల దుర్వినియోగంపై చర్యలు

గొలుగొండ: జాతీయ ఉపాధి హామీ పథకంలో 2022–23లో జరిగిన పనులపై గొలుగొండలో మంగళవారం ప్రజా వేదిక నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ రోజా రమణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో కూలీలు పనికి వెళ్లకుండా నిధులు మంజూరు చేయడంతో రూ.8 వేల వరకు వీఆర్పీల నుంచి రికవరీకి ఆదేశించారు. పప్పుశెట్టిపాలెం పంచాయతీలో జరిగిన ఇంటింటికి తాగునీటి సరఫరా పథకంలో పనులు చేయకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రూ.1.18 లక్షలు మంజూరు చేసినట్లు గ్రామ సభలో నిర్ధారణ కావడంతో నిధుల రికవరీకి చర్యలు తీసుకున్నారు. జోగంపేటతో పాటు ఆరు పంచాయతీల్లో గ్రామ సచివాలయాలు, డిజిటల్ లైబ్రరీల నిర్మాణ పనులు జరగకుండా రూ.4.35 లక్షల నిధులు, సిమెంట్ కొనుగోలు పేరిట నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన పంచాయతీ అధికారులపై రికవరీ, చర్యలకు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి నిర్మలదేవి, స్టేట్ రిసోర్సు పర్సన్ సూర్యనారాయణ, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల పరిషత్ అధికారులు, వీఆర్పీలు, అధికారులు పాల్గొన్నారు.



ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న జగన్‌మోహన్, అనురాధ

కె.కోటపాడు: పేదరికంతో మెరుగైన వైద్యం పొందలేని రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ శ్రీరామరక్ష అని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అన్నారు. ఆర్లి శివారు చింతపాలేనికి చెందిన వియ్యపు గోవిందరావు అనారోగ్యంతో ప్రవేటు ఆస్పత్రిలో చేరారు. మెరుగైన వైద్యానికి ఆరోగ్యశ్రీ వర్తించలేదు. ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్, మాజీ సర్పంచ్ బోళెం కృష్ణారావు, పాల సంఘం అధ్యక్షుడు చిరికి ప్రసాద్‌లు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దృష్టికి గోవిందరావు ఆరోగ్య పరిస్థితిని తీసుకెళ్లారు. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.40 వేలు మంజూరు చేయించారు. ఈ చెక్కును గోవిందరావుకు మంగళవారం అందించారు. సీఎం జగన్‌కు, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు రోగి కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయవాదుల నిరసన

మాకవరపాలెం: భూ హక్కుల చట్టం–2023 రద్దు కోరుతూ న్యాయవాదులు నిరసన తెలిపారు. నర్సీపట్నం బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రం వారపు సంతలో ర్యాలీ నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సీపట్నం: ఎన్జీవో సంఘం రూపొందించిన 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆర్డీవో హెచ్‌వీ జయరాం మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో సూర్యనారాయణ, ప్రెసిడెంట్ చింతకాయల శ్రీను, కార్యదర్శి రమణబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్‌లు కృష్ణ, రామచంద్ర పాల్గొన్నారు.

దేవరాపల్లి: నిస్సీ మినిస్ట్రీస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను దేవరాపల్లిలో స్థానిక ఎస్ఐ డి.నాగేంద్ర మంగళవారం ఆవిష్కరించారు. మినిస్ట్రీస్ డైరెక్టర్ డా. గొర్లె టైటస్, ఫార్మసిస్టు అల్లు సత్యమూర్తి, తోట అచ్చిబాబు, రాజు ప్రకాష్ పాల్గొన్నారు.

రంగాకు ఘన నివాళి

బుచ్చెయ్యపేట: మండలంలోపలు గ్రామాల్లో దివంగత నేత వంగవీటి రంగా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. వడ్డాదిలో రంగా విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు.

ముత్యమాంబ మాలధారణ

మాడుగుల రూరల్: మండలంలోని కేజే పురంలో భక్తులు ముత్యమాంబ మాలాధారణ చేసి, ఆలయంలో పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆడారి బాబ్జీ మంగళవారం తెలిపారు.

'సామాజిక బస్సు యాత్ర'ను విజయవంతం చేయండి

నాతవరం: ఈ నెల 30న నర్సీపట్నంలో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం సర్పంచ్ గొలగాని రాణి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆదేశాల మేరకు పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో జనాలు తరలివెళ్లాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మనం పిలిస్తే ప్రజలు అభిమానంతో వస్తారని, ముందుగా వారందరికి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చెక్కా ప్రభావతి, వైఎస్సార్‌సీపీ నాతవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు శెట్టి లచ్చబాబు, పార్టీ ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు చెక్కా జోగిరాజు, హైస్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ రెడ్డి వరహాలబాబు, వార్డు మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కరక అప్పలరాజు

సేంద్రియ వ్యవసాయం ఎప్పటికీ పండగే

చోడవరం రూరల్: యువత వ్యవసాయాన్ని వృత్తిగా స్వీకరించి, సేంద్రియ పద్ధతిలో సాగు చేసినట్లయితే భవిష్యత్‌లో లాభాల పంట పండించవచ్చని ప్రముఖ వ్యాపారవేత్త, ప్రయోగాత్మక వ్యవసాయదారు పూసర్ల రామారావు అన్నారు. స్థానిక ఉషోదయా విద్యా సంస్థల చైర్మన్ జె.రమణాజీ ఆధ్వర్యంలో మంగళవారం బిట్2కె23 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సేంద్రియ విధానంలో వినూత్న పంటలను పండించిన రోజున వ్యవసాయం పండగ అవుతుందన్నారు. వ్యాపారవేత్త పీఎస్‌కే గుప్త మాట్లాడుతూ వ్యాపారం మంచిగా సాగాలంటే ఓర్పు, సౌమ్యత, వస్తు నాణ్యతలను పాటించాలన్నారు. కార్యక్రమంలో యువ వ్యాపారి ఉప్పల హర్ష, మాడుగుల మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, కార్యక్రమ కోఆర్డినేటర్ పి.దొరబాబు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎన్ నాయుడు, డీన్ వెంకటవాసు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

నర్సీపట్నం: మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి, సమ్మెబాట పట్టారు. సమ్మెలో భాగంగా ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పెదబొడ్డేపల్లి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ముందు బైటాయించి నినాదాలు చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.